
MRR 69 TV

అవినీతిపై అక్షర సమరం

# మన అంకుశం

సంచలన సాయంకాలం దినపత్రిక

ఎడిటర్ : మచ్చా రామలింగారెడ్డి | సంపుటి : 5 | సంచిక : 328 | సోమవారం 13 అక్టోబర్ 2025 | పేజీలు : 4 | వెల : 3/-






# రాజధాని అభివృద్ధికి ముందుడుగు



- రాజధాని ఎడారి అన్నారు.. వేశ్యల రాజధాని అన్నారు..
- రైతులు రెట్టింపు ఫలాలు అనుభవించేలా చేస్తాం
- రాజధాని ఏర్పాటుకు దారి చూపింది అమరావతి రైతులే
- రైతుల సమస్య పరిష్కారానికి ముగ్గురితో కమిటీ
- సీఆర్డీఏ భవనాన్ని అట్టహాసంగా ప్రారంభించిన సీఎం చంద్రబాబు





**అంకుశం ప్రత్యేక ప్రతినిధి  అమరావతి**

మొన్నటి వరకు అధికారంలో ఉన్న నాయకులు అమరావతి  రాజధాని ఎడారి అన్నారు.. వేశ్యల రాజధాని అన్నారు.. అపహాస్యం చేశారు. భూము లు ఇచ్చిన రైతులు రెట్టింపు ఫలాలు అనుభవించేలా చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు.  జీ7 విధానంలో నిర్మించిన సీఆర్డీఏ భవనాన్ని సోమవారం  సీఎం చంద్రబాబు రాజధానికి భూములు ఇచ్చిన రైతులతో కలిసి ప్రారంభించారు. సీఆర్డీయే, ఏడీసీఎల్‌తో పాటు మున్సిపల్ శాఖకు సంబంధించిన అన్ని విభాగాలు ఒకే చోట నుంచి కార్యకలాపాలు నిర్వహించేలా ప్రభుత్వం భవన నిర్మాణాలు చేపట్టింది. ఈ కార్యాలయంలో ప్రారంభం అనంతరం రైతులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ..”రాష్ట్ర విభజన తర్వాత రాజధాని లేకుండా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడింది. రాజధాని ఎక్కడ - మిగతా3లో







## ఏపీ ఐఅండ్‌పీఆర్ డైరెక్టర్‌గా విశ్వనాథన్ బాధ్యతల స్వీకరణ



**(అంకుశం ప్రతినిధి, అమరావతి, అక్టోబర్: 13):**

ఆంధ్ర ప్రదేశ్ సమాచార పౌర సంబంధాల శాఖ సంచాలకులు (డైరెక్టర్)గా కె.ఎస్. విశ్వనాథన్ సోమవారం సమాచార పౌర సంబంధాల శాఖ రాష్ట్ర - మిగతా2లో

## నమ్మించి మోసం చేశారు

- నకిలీ మద్యం కేసు.. సంచలన విషయాలు బయటపెట్టిన జనార్దన్‌రావు
- వైకాపా పాలనలో జోగి రమేశ్ ఆధ్వర్యంలోనే నకిలీ మద్యం తయారీ
- “ఏప్రిల్‌లో జోగి రమేశ్ ఫోన్ చేసి నకిలీ మద్యం తయారు చేయాలన్నారు.
- కూటమి ప్రభుత్వానికి చెడ్డపేరు తెచ్చేందుకు సహకరించాలని కోరారు.
- నకిలీ మద్యం తయారీకి సంబంధం లేదు
- రమేశ్‌తో చిన్నప్పటి నుంచి నాకు పరిచయం ఉంది



2

## ‘నేను తిరుమలకు వస్తా. చంద్రబాబు కూడా రావాలి

విజయవాడ: టీడీపీ నేతల చుట్టూ తిరుగుతున్న నకిలీ మద్యం కేసులో తన పేరును ఆ కేసులో నిందితుడితో చెప్పించడంపై వైఎస్సార్‌సీపీ నేత, మాజీ మంత్రి జోగి రమేష్ మండిపడ్డారు. కస్టడీలో ఉన్న జనార్ధన్‌రావుతో తన పేరును చెప్పిస్తారా? అంటూ ప్రశ్నించారు. తప్పులను కప్పి పుచ్చుకునేందుకు చంద్రబాబు డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఈరోజు(సోమవారం, అక్టోబర్ 13వ తేదీ) విజయవాడ నుంచి ప్రెస్‌మీట్‌లో మాట్లాడిన - మిగతా3లో



## ‘సూపర్ జీఎస్టీ’ ఈవెంట్‌కు ఆహ్వానం



**అంకుశం ప్రత్యేక ప్రతినిధి  ఢిల్లీ**

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు సోమవారం నాడు ఢిల్లీలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో జరగనున్న రెండు కీలక కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా హాజరు కావాలని ఆయన ప్రధానిని స్వయంగా ఆహ్వానించారు. ఈ భేటీ అనంతరం, తన పర్యటన వివరాలను చంద్రబాబు ట్వీట్ చేసి వెల్లడిం చారు. నవంబర్ 14, 15 తేదీలలో విశాఖపట్నంలో జరగనున్న ప్రతిష్ఠా త్మక సీఐఐ భాగస్వామ్య సదస్సు–2025కు అధ్యక్షత వహించాలని ప్రధాని మోదీని కోరినట్లు చంద్రబాబు తెలిపారు. దీంతో పాటు, త్వరలోనే కర్నూలులో ‘సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్’ పేరుతో నిర్వ హిం చనున్న కార్యక్రమానికి కూడా రావాలని ఆహ్వానించినట్లు పేర్కొన్నా రు. ప్రజలకు ప్రయోజనం చేకూర్చేలా తీసుకొచ్చిన నూతన తరం జీఎస్టీ సంస్కరణలకు ప్రజల నుంచి వస్తున్న స్పందనను వేడుకగా జరిపేందుకే ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన వివరించారు. అంత కుముందు, ప్రభుత్వ అధినేతగా 25 సంవత్సరాల ప్రజాసేవను పూర్తి చేసుకున్న అరుదైన మైలురాయిని చేరుకున్నందుకు ప్రధాని మోదీకి ఆంధ్రప్రదేశ్ ప్రజల తరపున చంద్రబాబు అభినందనలు తెలిపారు.

## పోలీసుల్లో క్రీడా స్ఫూర్తిని నింపేందుకే పోటీలు

### హోం మంత్రి అనిత, డీజీపీ హరీష్ కుమార్ గుప్తా

**అంకుశం ప్రత్యేక ప్రతినిధి  అమరావతి**

అఖిల భారత పోలీస్ పవర్ లిఫ్టింగ్ క్లస్టర్ పోటీలను రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత, డీజీపీ హరీష్ కుమార్ గుప్తా సోమవారం ఏపీఎస్పీ 6వ బెటాలియన్ లో ప్రారంభించారు. ఈ సందర్భంగా హోంమంత్రి అనిత మాట్లాడుతూ.. ఐదు రోజుల పాటు రెండు ప్రాంతాల్లో ఈ పోటీలు నిర్వహిస్తామన్నారు. పోలీసుల క్రీడా స్ఫూర్తిని నింపేందుకు గత ఏడాది ఈ పోటీలు ప్రారంభించామని చెప్పారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు అయిన తర్వాత మొదటి సారిగా పోటీలు జరగటం శుభ పరిణామమన్నారు. పవర్ లిఫ్టింగ్‌తో పాటు, యోగా పోటీలను నిర్వహించటం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. యోగాలో రాష్ట్రం గిన్నిస్ బుక్ సాధించిన సంగతి తెలిసిందే అని అన్నారు. రాజధానిలో స్పోర్ట్స్ సిటీ ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. క్రీడలకు కూటమి ప్రభుత్వం పాధాన్యత ఇస్తుందన్నారు. అన్ని రాష్ట్రాల నుంచి 1011 మంది క్రీడాకారులు పోటీల్లో పాల్గొననున్నారని మంత్రి అనిత పేర్కొన్నారు



# రాజధాని అభివృద్ధికి ముందుడుగు





-మొదటిపేజీ తరువాయి

పెట్టాలనే అంశాన్ని కూడా చెప్పకుండా విభజన చేశారు. రాజధాని కోసం జాగా కూడా లేని పరిస్థితుల్లో రాష్ట్ర విభజన చేశారు. రాజధాని విషయంలో నాటి యూపీఏ ప్రభుత్వం లేనిపోని పంచాయితీ పెట్టింది. రాష్ట్రం మధ్యలో రాజధాని పెడితే అందరికీ బాగుంటుందని అమరావతిలో ఏర్పాటు చేశాం. రాజధాని నిర్మాణానికి భూమి కావాలి... ప్రణాళికలకు అనుగుణంగా రాజధాని నిర్మించగలరా అని అనుమానపడ్డారు. సైబరాబాద్ నిర్మించిన అనుభవంతో అమరావతి నిర్మాణం ప్రారంభించాం. భూమి కోసం ఎదురుచూస్తున్న సమయంలో అమరావతి రైతులు నాకు దారి చూపారు. రాజధాని నిర్మాణానికి భూ సమీకరణ అనే కొత్త విధానాన్ని తెచ్చాం. సమీకరణ విధానాన్ని విజయవంతం చేసిన చరిత్ర అమరావతి రైతులదే. ప్రపంచంలో ఎక్కడా ల్యాండ్ పూలింగ్ విధానం లేదు...మనమే ఈ విధానాన్ని తెచ్చాం... సక్సెస్ చేశాం. అమరావతి పనుల రీ%-%స్టార్ట్ తర్వాత మొదటిగా సీఆర్డీఏ బిల్డింగ్ ప్రారంభమైంది.. నాకు సంతోషంగా ఉంది. సీఆర్డీఏ భవన ప్రారంభం రాజధాని అభివద్ధి యాత్రకు ఆరంభం."అని ముఖ్యమంత్రి వివరించారు. అమరావతి పరిపాలనకు కేంద్ర బిందువుగా ఉంటుంది. రైతులు వచ్చిన అవకాశాన్ని అందిపుచ్చుకుంటే అనుకున్న లక్ష్యాలు సాధిస్తారు. ఇంటికో పారిశ్రామికవేత్త విధానం అమరావతి నుంచే ప్రారౌభం కావాలి. అమరావతి అభివద్ధికి ఆటంకాలు లేవు. అమరావతిని క్వాంటం వ్యాలీ చేస్తున్నాం... విశాఖకు గూగుల్ డేటా సెంటర్ వస్తోంది. ఒకప్పుడు ఐటీ.. ఇప్పుడు క్వాంటం, డేటా సెంటర్, ఏఐ వంటి టెక్నో రంగాలదే హవా. అమరావతి రైతుల అభివద్ధికి అండగా ఉంటాం... చేయూతనిస్తాం. రాజధాని అమరావతి పునాదులు చాలా బలంగా ఉన్నాయి. దేశంలోని పవిత్ర దేవాలయాలు, మసీదులు, చర్చీల నుంచి మట్టి, జలాలు తెచ్చి శంకుస్థాపన చేశాం. రాజధాని అభివద్ధి కోసం ప్రతి రోజూ వేంకటేశ్వర స్వామిని ప్రార్థిస్తాను. అమరావతి రైతులను మరిచేదే లేదు. త్వరలో భూములిచ్చిన రైతులతో ప్రత్యేకంగా సమావేశం అవుతా. అందరం కలిసి రాజధానిని అభివద్ధి చేసుకుందాం." అని సీఎం చెప్పారు. రాజధాని రైతులకు ఎలాంటి ఇబ్బందులూ రాకుండా చూస్తాం. రైతులకు ఉన్న సమస్యలను పరిష్కరిస్తాం. రాజధాని రైతుల సమస్యలు పరిష్కరించే బాధ్యతను కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, మంత్రి నారాయణ, ఎమ్మెల్యే శ్రావణ్ కుమార్ తీసుకోవాలి. రైతులతో నిరంతరం మాట్లాడి వారి సమస్యలకు పరిష్కారం చూపే బాధ్యతను ఈ ముగ్గురు తీసుకుంటారు. ఈ కార్యక్రమంలో కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, మంత్రి నారాయణ, ఎమ్మెల్యేలు తెనాలి శ్రావణ్ కుమార్, ధూళిపాళ నరేంద్ర, కొలికపూడి శ్రీనివాసరావు, మున్సిపల్, పట్టణాభివృద్ధి శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# కూటమిలో మద్యం ప్రకంపనలు

**తిరుపతి :** ఏపీలో నకిలీ మద్యం ప్రకంపనలు సృష్టించింది. చిత్తూరు జిల్లా తంబళ్లపల్లె నియోజకవర్గం లో నకిలీ మద్యం శిబిరం వెలుగులోకి వచ్చింది. ఎక్సైజ్ అధికారుల తనిఖీలో బయటపడింది. ఈ నకిలీ మద్యం తయారీలో సంబంధం ఉన్నట్టు ఆరోపణలు రావడంతో తంబళ్లపల్లె టిడిపి ఇన్చార్జ్ జయ చంద్రారెడ్డి పై పార్టీ వేటు వేసింది. మరో నేతపై కూడా టిడిపి హై కమాండ్ చర్యలు తీసుకుంది. అయితే దీనిని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రచార అస్త్రంగా మార్చుకుంది. అయితే నకిలీ మద్యం పై ఆరోపణలు వచ్చిన వెంటనే తాము చర్యలు తీసుకున్నామని.. ఈ నిందితులకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలతో ముందస్తు ఒప్పందం కుదిరింది అన్న అనుమానాలు ఉన్నాయి. అయితే ఇవేవీ పట్టించుకోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అదే పనిగా ప్రచారం చేస్తోంది. అయితే దీనిపై కేవలం టిడిపి నేతలు కౌంటర్ ఇస్తున్నారు. బిజెపితో పాటు జనసేన నేతలు స్పందించకపోవడం కూటమిలో ఉన్న గ్యాప్ ను తెలియజేస్తోంది. కూటమి అధికారంలోకి వచ్చిన తొలి ఏడాది మూడు పార్టీల మధ్య సమన్వయం బాగానే నడిచింది. ఇది ఉమ్మడి ప్రభుత్వం కావడంతో ఏ పార్టీపై రాజకీయంగా విమర్శలు వచ్చినా.. తిప్పి కొట్టాల్సిన అవసరం మూడు పార్టీలపై ఉంది. గతంలో చాలా పరిణామాల విషయంలో మూడు పార్టీలు సమన్వయంతో ముందుకు సాగాయి. కానీ ఇప్పుడు నకిలీ మద్యం వ్యవహారంలో మాత్రం తెలుగుదేశం పార్టీని టార్గెట్ చేస్తోంది వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ. కానీ దానిని అడ్డుకోవడంలో కేవలం తెలుగుదేశం మాత్రమే ముందుంటోంది. ఈ విషయంలో బిజెపితో పాటు జనసేన నేతలు పెద్దగా కలుగజేసుకోవడం లేదు. దీనిని ఛాన్స్ గా తీసుకుంటోంది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ. అదే పనిగా టిడిపి పై వ్యతిరేక ప్రచారం చేస్తోంది కూటమి మరో 15 ఏళ్ల పాటు కొనసాగాలని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ బలంగా కోరుకుంటున్నారు. తెలుగుదేశం పార్టీతో సమన్వయం చేసుకొని ముందుకు సాగాలని సూచిస్తున్నారు. కానీ క్షేత్రస్థాయిలో ఆ పరిస్థితి లేదు. కూటమిలో తాము ఉన్నామన్న విషయాన్ని మూడు పార్టీలు మరిచిపోతున్నాయి. ఆ పార్టీపై ఆరోపణలు వచ్చాయి కదా.. తామెందుకు స్పందించాలన్న రీతిలో జనసేనతో పాటు బిజెపి నేతలు ఉన్నారు. నకిలీ మద్యం వ్యవహారంలో టిడిపి నేతల పేర్లు బయటకు వచ్చాయి. వారిపై చర్యలు తీసుకుంది పార్టీ నాయకత్వం. గత వైసిపి ప్రభుత్వం వ్యవహరించిన తీరుకు భిన్నంగా చంద్రబాబు ముందుగానే చర్యలకు ఉపక్రమించారు. కానీ ఎందుకో ఈ విషయంలో జనసేనతో పాటు బిజెపి నుంచి సహాయ నిరాకరణ ఎదుర్కొంటోంది తెలుగుదేశం పార్టీ. ఇలానే ముందుకు సాగితే కూటమిలో ఇబ్బందికర పరిస్థితులు రావడం ఖాయం.



**రిమాండ్ రిపోర్ట్ లో సంచలన విషయాలు**

నకిలీ మద్యం కేసు రిమాండ్ రిపోర్టులో సంచలన విషయాలు ప్రస్తావించారు పోలీసులు. కల్తీ మద్యం కేసులో కింగ్ పిన్ జనార్ధన్ రావు 2012 నుండి లిక్కర్ వ్యాపారం ప్రారంభించారు. ఒఔఖీ బార్ ను నిర్వహిస్తున్నారు. లాభాలు వస్తున్న సమయంలో సుప్రీంకోర్టు మార్గదర్శకాలతో హైవే మీద ఉన్న ఒఔఖీ బార్ ఇతర ప్రదేశానికి మార్చారు. వ్యాపారంలో పోటీ పెరగడం, దీనికి కరోనా తోడవడంతో 2021 వరకు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు పడ్డారు. 2021 నుండి నకిలీ మద్యం తయారీ వ్యాపారం ప్రారంభించారు. మొట్టమొదటిగా హైదరాబాద్ నిజాంపేటలో ఒక గది అద్దెకి తీసుకొని కల్తీ మద్యం తయారీ చేశారు. మద్యాన్ని 35 లీటర్ల ప్లాస్టిక్ డబ్బాలో నింపి.. నకిలీ ఇన్వాయిస్ లతో విజయవాడ ఇబ్రహీంపట్నం పంపించే వాడు. అక్రమ మద్యం డబ్బాలపై ఫినాయిల్ స్టిక్కర్ వేసి ఆర్టీసీ కొరియర్ ద్వారా ఇబ్రహీంపట్నం చేరవేసే వాడు. ప్లాస్టిక్ డబ్బాల్లో మద్యం ఉన్నా ఎటువంటి అనుమానం తలెత్తేది కాదు. కేసులో ౦5 నిందితుడు హాజీ దాన్ని రిసీవ్ చేసుకునే వాడు. ఈ అక్రమ మద్యాన్ని లీటర్ బాటిల్ లో తన బార్ లో లూస్ విక్రయాలు చేయటం వల్ల పెద్దగా అనుమానం కలగలేదని రిమాండ్ రిపోర్టులో పొందుపరిచారు. 2022లో ఇ 7 పేరుతో మరో ఆరుగురితో కలిసి హైదరాబాద్ లో మరో కొత్త బార్ ప్రారంభించాడు జనార్ధన్. అక్కడి నుండి 35 లీటర్ల బాటిల్స్ లో అక్రమ మద్యం తీసుకొచ్చి ఇబ్రహీంపట్నం ఒఔఖీ బార్ లో అమ్మడం జరిగింది. 2023 జనవరిలో ఆరుగురు భాగస్వాములతో కలిసి గోవా వెళ్లాడు జనార్ధన్ రావు. గోవాలో తెలుగు వ్యక్తి (ఈ కేసులో ౦3) బాలాజీ లిక్కర్ స్టోర్ లో జనార్ధన్ కు పరిచయం ఏర్పడింది. అప్పటి నుండి ఇద్దరూ రెగ్యులర్ టచ్ లో ఉన్నారు. ఏపీ లో లిక్కర్ ధరలు ఎక్కువగా ఉండడంతో గోవా నుండి ఖరీదైన లిక్కర్ బ్రాండ్ కొనుగోలు చేస్తున్నారని జనార్ధన్ కు చెప్పాడు బాలాజీ. గోవాలో దొరుకుతున్న ఖరీదైన మద్యం మాదిరి నకిలీ మద్యాన్ని ఏపీకి పంపిస్తానని జనార్ధన్ కు ప్రతిపాదించాడు బాలాజీ. డిస్టలరీస్ తో బాలాజీకున్న పరిచయాలతో క్యారమిల్, స్పిరిట్ ఇతర ముడి పదార్థాలు పంపగా 2023 నుండి ఇబ్రహీంపట్నం ఒఔఖీ బార్ లో కల్తీ మద్యం తయారీ ప్రారంభించాడు జనార్ధన్ రావు. 2023 ఏప్రిల్ నుండి కల్తీ మద్యం తయారీ వ్యాపారం ప్రారంభించాడు జనార్ధన్ రావు. నకిలీ లేబుల్స్ కేసులో ౦4గా ఉన్న రవి హైదరాబాద్ నుండి సరఫరా చేశాడు. బాటిల్స్ మూతలు హైదరాబాద్ నుండి సరఫరా చేశాడు దారబోయిన ప్రసాద్. బెంగుళూరు, ముంబై, ఢిల్లీ నుండి ఏపీకి జనార్ధన్ కు ఐరిష్ వ్యాన్ లో సరఫరా చేశాడు బాలాజీ. ఒఔఖీ బార్ లో ఒకరోజు ఉండి కల్తీ మద్యం కోసం మిశ్రమం తయారు చేశాడు బాలాజీ. తర్వాత మిశ్రమం సాయంతో జనార్ధన్ రావు సోదరుడు జగన్ మోహన్ మంజీర విస్కీ, కేరళ మార్ట్ విస్కీ, ఓల్డ్ అడ్మినరల్, క్లాసిక్ బ్లూ వంటి కల్తీ మద్యం తయారు చేశాడు. మొదట కల్తీ మద్యం బాటిల్స్ ఒఔఖీ బార్ లో నే విక్రయించారు. ఒక్కో క్వార్టర్ బాటిల్ పై 40 రూపాయలు లాభం గడించాన జనార్ధన్ రావు. 2024 ఎన్నికల సమయంలో నిఘా పెరగడంతో బాలాజీ స్పిరిట్ సరఫరా చేయలేదు. కొత్తగా ప్రైవేట్ మద్యం దుకాణాలు తెరవడంతో కల్తీ మద్యం కార్యకలాపాలు తాత్కాలికంగా నిలిపివేశాడు జనార్ధన్ రావు. తంబళపల్లి టీడీపీ అభ్యర్థిగా పోటీ చేసిన జయచంద్రారెడ్డికి జనార్ధన్ రావు స్నేహితుడు. టీడీపీ నేత జయచంద్రారెడ్డి అనుచరుడు సురేంద్ర నాయుడు, జయచంద్రారెడ్డి పీఏ రాజేశ్ వైన్ షాపులు కొనుగోలు చేశారు. ములకలచెరువుకు చెందిన బాలగిరి సిద్దా ద్వారా రాజేష్, సురేంద్రతో స్నేహం చేశాడు జనార్ధన్ రావు. వారికి మద్యం వ్యాపారంలో అనుభవం లేకపోవడంతో వ్యాపారంలో నష్టం చవిచూశారు. దాంతో షాపులు జనార్ధనరావు పర్యవేక్షణ చేయమన్నారు. 2025 మే, జూన్ లో ములకలచెరువులో కల్తీ మద్యం తయారీ ప్రారంభించాడు జనార్ధన్ రావు. అదే సమయంలో ఇబ్రహీంపట్నంలో కూడా కల్తీ మద్యం తయారీ వ్యాపారం ప్రారంభించి విక్రయాలు జరిపాడు. జయచంద్రారెడ్డి ఆఫ్రికాలో ఉన్నాడని తెలిసి అక్కడికి గత నెల 25న వెళ్ళాడు జనార్ధన్ రావు. ఆఫ్రికాలోని రువాండలో జనార్ధన్ ఉన్న సమయంలో ములకలచెరువు, ఇబ్రహీంపట్నంలో కల్తీ మద్యం తయారీపై దాడులు నిర్వహించారు. అది తెలుసుకుని జనార్ధన్ ఇండియాకు వచ్చాడు" అని రిపోర్టులో పొందుపరిచారు.

## ధర్మవరం 9వ్వార్డులో మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి జన్మదిన వేడుకలు!




**అంకుశం న్యూస్ ధర్మవరం అక్టోబర్ 13:** ధర్మవరంలో మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని 9వ వార్డు లింగిశెట్టి పాలెం లోగల శ్రీ లింగేశ్వర దేవాలయంలో మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి పేరుమీద వైసీపీ నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మాజీ మున్సిపల్ వైస్, మరియూ కౌన్సిలర్ మాసపల్లి సాయికుమార్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. అనంతరం కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాసపల్లి సాయి కుమార్ మాట్లాడుతూ.. పట్టణం ప్రజలకు నీటి కొరత లేకుండా చేసిన నాయకుడు, బడుగు బలహీన వర్గాల కోసం, ముస్లిం మైనార్టీల కోసం, బీసీ సంఘాల కోసం కష్టపడినటువంటి వ్యక్తి కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాసపల్లి సాయికుమార్, సూరి, ఓం ప్రకాష్, గొట్లూరూ తిమ్మన్న, జ్యోతి మల్లికార్జున, వెంకటేష్, గుడ్లూరు రామాంజి, కుళ్లాయప్ప తదితరులు పాల్గొన్నారు

## నకిలీ మద్యం పై - వై.యస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ ధర్నా !




**అంకుశం న్యూస్ ధర్మవరం అక్టోబర్ 13:** వై.యస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీ వైయస్ జగన్ మోహన్ రెడ్డి గారి ఆదేశాల మేరకు ు తెలుగుదేశం ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా నకిలీ మద్యం తయారీని ఒక కుటీర పరిశ్రమలాగ మార్చి, ప్రజల ప్రాణాలను ప్రమాదంలోకి నెడుతున్న నేపథ్యంలో, ప్రభుత్వ తీరుకు వ్యతిరేకంగా రాష్ట్రవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తున్న సందర్భంగా, కేతిరెడ్డి సోదరుడు , కేతిరెడ్డి వెంకటకృష్ణ ఆధ్వర్యంలో ధర్మవరం పట్టణంలోని (MRO కార్యాలయం ఆవరణలో) ఎక్సైజ్ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టి అనంతరం వినతి పత్రం అందజేసిన వారిలో యువనాయకులు శ్రీ కేతిరెడ్డి వెంకటకృష్ణారెడ్డి,గోరకాటి పురుషోత్తం రెడ్డి తదితరులు వై ఎస్ ఆర్ సీపీ నాయకులు పాల్గొన్నారు.

## ఏపీ ఐఅండ్‌పీఆర్ డైరెక్టర్‌గా విశ్వనాథన్ బాధ్యతల స్వీకరణ

-మొదటిపేజీ తరువాయి

కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. సమాచార శాఖ సంచాలకులుగా ఉన్న హిమాన్షు శుక్లా శ్రీ పొట్టి శ్రీరాములు జిల్లా నెల్లూరు కలెక్టర్ గా ప్రభుత్వం బదిలీ చేసిన అనంతరం ప్రఖర్ జైన్ కు సమాచార పౌర సంబంధాల శాఖ అదనపు బాధ్యతలు అప్పగించారు. విశాఖ మెట్రోపాలిటన్ రీజియన్ డెవలప్మెంట్ అథారిటీ కమిషనర్ గా ఉన్న కె.ఎస్. విశ్వనాథన్ ను సమాచార పౌర సంబంధాల శాఖ సంచాలకులు గా నియమిస్తూ ప్రభుత్వం ఇటీవల ఉత్తర్వులు జారీ చేసింది. గతంలో ఆయన అనంతపురం అసిస్టెంట్ కలెక్టర్, నరసాపురం సబ్ కలెక్టర్, ప్రకాశం, విశాఖపట్టణం జిల్లాల జాయింట్ కలెక్టర్ బాధ్యతలు నిర్వహించారు. ఈ నేపథ్యంలో బాధ్యతలు స్వీకరించిన విశ్వనాథన్ కు సమాచార శాఖ ఉన్నతాధికారులు, అధికారులు, సిబ్బంది అభినందనలు తెలిపారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం శాఖ కార్యకలాపాలు, నిర్వర్తిస్తున్న విధులపై అధికారులతో నూతన సంచాలకులు సమీక్షించారు.

## 'నేను తిరుమలకు వస్తా. చంద్రబాబు కూడా రావాలి..

-మొదటిపేజీ తరువాయి

జోగి రమేష్.. చంద్రబాబు దిగజారుడు రాజకీయాలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. తన భార్యా బిడ్డల సాక్షిగా ఏ తప్పూ చేయలేదని, నకిలీ మద్యం కేసుతో అసలు తనకు సంబంధమే లేదని స్పష్టం చేశారు. ఈ కథ మొత్తం చంద్రబాబుదేనని, సిట్ చీఫ్‌కు కథ, స్క్రీన్ ప్లే, డైరెక్షన్ అంతా కూడా చంద్రబాబే అందిస్తున్నారని మండిపడ్డారు. 'జనార్ధన్ పిల్లల్ని వేధించి నాపై తప్పుడు కేసులు పెట్టించారు. ప్రభుత్వాన్ని నిలదీస్తే తప్పుడు కేసుల్లో ఇరికించారు. లైడిటెక్టర్ పరీక్షలకు నేను రెడీ.. చంద్రబాబు మరి నువ్వు?. నకిలీ లిక్కర్ స్కాం కేసులో నా ప్రమేయం లేదు. నాకు సంబంధం ఉందని నిరూపిస్తే నేను ఏ శిక్షకైనా సిద్ధమే. నా భార్య,పిల్లలతో తిరుమలకు వస్తా. చంద్రబాబు కూడా కుటుంబంతో తిరుమలకు రావాలి. అక్కడ నేను తప్పు చేశానని నువ్వు చెబితే నేను ఏ శిక్షకైనా సిద్దమే. డైవర్షన్ పాలిటిక్స్‌లో భాగంగా జనార్ధన్‌తో నా పేరు చెప్పించారు. రిమాండ్ రిపోర్టులో నా పేరు లేదు. కృష్ణాజిల్లా నా అడ్డా. నేను ఇక్కడే ఉంటా. నాపై చేస్తున్న ఆరోపణల్ని మీ ఇంట్లో వాళ్లు కూడా నమ్మరు' అని జోగి రమేష్ స్పష్టం చేశారు.

## నమ్మించి మోసం చేశారు.

**అమరావతి:** నకిలీ మద్యం కేసులో నిందితుడు జనార్దన్‌రావు సంచలన విషయాలు బయటపెట్టాడు. వైకాపా పాలనలో జోగి రమేశ్ ఆధ్వర్యంలోనే నకిలీ మద్యం తయారీ జరిగిందని పేర్కొన్నాడు. కూటమి ప్రభుత్వం రాగానే నిఘా పెరగడంతో తయారీ ఆపేసినట్లు వివరించాడు. "ఏప్రిల్‌లో జోగి రమేశ్ ఫోన్ చేసి నకిలీ మద్యం తయారు చేయాలన్నారు. కూటమి ప్రభుత్వానికి చెడ్డపేరు తెచ్చేందుకు సహకరించాలని కోరారు. నకిలీ మద్యం తయారీ మొదట ఇబ్రహీంపట్నంలో పెట్టాలనుకున్నాం. రమేశ్ ఆదేశాలతో తంబళ్లపల్లిలో తయారీ ప్రారంభించాం. తంబళ్లపల్లి అయితే చంద్రబాబుపై బురద జల్లొచ్చని చెప్పారు. ఆర్థిక సాయం చేస్తామని హామీ ఇచ్చారు. నన్ను కావాలనే ఆఫ్రికాలోని నా మిత్రుడి వద్దకు పంపారు. జోగి రమేశ్ తన మనుషులతో లీక్ ఇచ్చి రైడ్ చేయించారు. తెదేపా వారిని చంద్రబాబు సస్పెండ్ చేయడంతో ప్లాన్ మార్చారు. ఇబ్రహీంపట్నంలోనూ సరకు తెచ్చి పెట్టాలన్నారు. ఇబ్రహీంపట్నం గోదాములో ముందురోజే సరకు తెచ్చిపెట్టారు. మళ్లీ లీక్ ఇచ్చి రైడ్ చేయించారు. సాక్షి మీడియాను కూడా ముందే అక్కడ ఉంచారు. పథకం ప్రకారం చంద్రబాబు సర్కారుకు చెడ్డపేరు వచ్చిందని రమేశ్ చెప్పారు. అనుకున్నట్టే అంతా జరిగింది.. నువ్వు ఆఫ్రికా నుంచి రావొద్దని చెప్పారు. అంతా నేను చూసుకుంటా.. బెయిలిప్పిస్తా అని హామీ ఇచ్చారు. ఆ తర్వాత హ్యాండిచ్చారు. నా తమ్ముడిని కూడా ఇరికించారు. జయచంద్రారెడ్డికి వచ్చే ఎన్నికల్లో సీటు రాదని జోగి రమేశ్ నమ్మించారు. జయచంద్రారెడ్డికి.. నకిలీ మద్యం తయారీకి సంబంధం లేదు. రమేశ్‌తో చిన్నప్పటి నుంచి నాకు పరిచయం ఉంది. నమ్మించి మోసం చేశారు. అందుకే బయటకు వచ్చి నిజం చెబుతున్నా" అని జనార్దన్‌రావు తెలిపాడు.

## పాలిటిక్స్‌కి రాయపాటి ఫ్యామిలీ దూరం

**గుంటూరు :** రాజకీయంగా ఒక వెలుగు వెలిగిన చాలా కుటుంబాలు తర్వాత కనుమరుగయ్యాయి. అటువంటి జాబితాలో చాలా కుటుంబాలు ఉన్నాయి. అయితే గుంటూరు జిల్లాలో తనకంటూ రాజకీయం చేసిన రాయపాటి కుటుంబం ఇప్పుడు.. స్వచ్ఛంద విరమణ చేయాల్సి వచ్చింది. ఆ పరిస్థితులు దాపురించాయి. చిన్న వయసులోనే కాంగ్రెస్ పార్టీ ద్వారా రాజ్యసభలో అడుగుపెట్టారు రాయపాటి సాంబశివరావు. తెలుగుదేశం ప్రభంజనంలో సైతం ఆయన గెలిచిన సందర్భాలు ఉన్నాయి. అయితే రాష్ట్ర విభజనతో కాంగ్రెస్ పార్టీ ఇబ్బందికర పరిస్థితుల్లోకి వెళ్ళింది. దీంతో తప్పనిసరి పరిస్థితుల్లో టిడిపిలోకి వచ్చారు రాయపాటి. ఒకసారి ఆ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి గెలిచారు. రెండోసారి పోటీ చేసి ఓడిపోయారు. అయితే ఎన్నికల్లో ఆయనకు కానీ.. కుటుంబానికి కానీ ఎటువంటి ప్రాధాన్యత ఇవ్వలేదు చంద్రబాబు. దీంతో ఎన్నికలకు ముందు రాయపాటి కుమారుడు టిడిపి నాయకత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. అందుకే టిడిపి అధికారంలోకి వచ్చినా ఆ కుటుంబానికి ఎటువంటి ప్రాధాన్యం లేకుండా పోయింది. అందుకే ఆ కుటుంబం పూర్తిగా రాజకీయాలనుంచి వైదొలగాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. 1982లో తెలుగుదేశం పార్టీ ( ఆవిర్భవించింది. ఆ సమయంలో యువజన కాంగ్రెస్ లో ఉన్నారు రాయపాటి సాంబశివరావు. కమ్మ సామాజిక వర్గం నేత కావడంతో ఆయనను గుర్తించింది కాంగ్రెస్ పార్టీ. తొలిసారిగా రాజ్యసభకు నామినేట్ చేసింది. అప్పుడు ఆయన వయసు కేవలం 39 సంవత్సరాలు మాత్రమే. అటు తరువాత కాంగ్రెస్ పార్టీలో తిరుగులేని నేతగా ఎదిగారు రాయపాటి. 1996, 1998, 2004, 2009లో కాంగ్రెస్ పార్టీ తరఫున ఎంపీగా గెలిచారు. 2014లో టిడిపి తరఫున పోటీ చేసి మరోసారి పార్లమెంట్ సభ్యులు అయ్యారు. 2019లో టిడిపి తరఫున పోటీ చేసి ఓడిపోయారు. 2024 ఎన్నికల్లో తనతో పాటు తన కుమారులను పోటీ చేయించాలని చూశారు. కానీ మారిన సమీకరణ నేపథ్యంలో చంద్రబాబు చాన్స్ ఇవ్వలేదు. 2024 ఎన్నికల్లో రాయపాటి సాంబశివరావు నరసారావు పేట పార్లమెంట్ సీటును ఆశించారు. గుంటూరు నుంచి కూడా అవకాశం కోరారు. కుమారుడు రంగారావుకు సత్తెనపల్లి టికెట్ అడిగారు. కానీ సత్తెనపల్లి నుంచి మాజీ మంత్రి కన్నా లక్ష్మీనారాయణ కు ఛాన్స్ దక్కింది. గుంటూరు నుంచి పారిశ్రామికవేత్త పెమ్మసాని చంద్రశేఖర్ కు అవకాశం ఇచ్చారు. నరసరావుపేట పార్లమెంట్ స్థానం నుంచి లావు శ్రీకృష్ణదేవరాయలకు అవకాశం ఇచ్చారు. దీంతో రాయపాటి కుమారుడు రంగారావు తీవ్ర ఆగ్రహంతో ఊగిపోయారు. తెలుగుదేశం పార్టీకి రాజీనామా చేశారు. అయితే ఇప్పుడు టిడిపి అధికారంలోకి వచ్చి 16 నెలలు దాటుతోంది. కానీ ఇంతవరకు రాయపాటి సాంబశివరావుకు ఎటువంటి పిలుపు లేదు. దీంతో రాజకీయాలనుంచి నిష్క్రమించడమే మేలని ఆ కుటుంబం ఒక నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది. చూడాలి వారి నిర్ణయం ఎలా ఉంటుందో?

## గొట్టిపాటికి కలిసి రాని కాలం

**విజయవాడ :** కొందరు మంత్రుల తీరుతో సీఎం చంద్రబాబు అసంతృప్తితో ఉన్నట్లు ప్రచారం సాగుతోంది. నిన్న జరిగిన క్యాబినెట్ సమావేశంలో సీఎం ఫైర్ అయినట్లు సమాచారం. ముఖ్యంగా విద్యుత్ శాఖపై తీవ్ర అసంతృప్తితో ఉన్నట్లు తెలుస్తోంది. ఇటీవల చార్జీలు తగ్గించిన సంగతి తెలిసిందే. ట్రూ డౌన్ పేరిట రాష్ట్ర ప్రభుత్వం చార్జీలను తగ్గించింది. చార్జీలు తగ్గించడం ఉమ్మడి ఏపీలో ఇదే తొలిసారి. కానీ దీనిపై విద్యుత్ శాఖ ప్రజల్లోకి బలంగా వెళ్లకపోవడంపై చంద్రబాబు ఆగ్రహంగా ఉన్నట్లు తెలుస్తోంది. భారీ ఎత్తున చార్జీలు తగ్గిస్తే ప్రచారం చేసుకోకపోతే ఎలా అంటూ క్యాబినెట్ సమావేశంలో చంద్రబాబు ప్రశ్నించినట్లు తెలుస్తోంది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ దుష్ప్రచారం చేస్తుంటే ఏం చేస్తున్నారు అని మంత్రి గొట్టిపాటి రవికుమార్ ను చంద్రబాబు మందలించినట్లు తెలుస్తోంది. వాస్తవానికి క్యాబినెట్ సమావేశం జరిగిన ప్రతిసారి మంత్రుల వ్యవహార శైలి చర్చకు వస్తోంది. కొంతమంది మంత్రులకు ఉద్వాసన తప్పదని ప్రచారం జరుగుతోంది. కానీ కూటమి అధికారంలోకి వచ్చి 16 నెలలు మాత్రమే అవుతోంది. సాధారణంగా మంత్రివర్గ విస్తరణ అనేది రెండేళ్లకు ఒకసారి జరుపుతారు. గత వైసిపి ప్రభుత్వం అయితే అధికారంలోకి వచ్చిన మూడేళ్ల తరువాత విస్తరణ చేపట్టింది. కానీ చంద్రబాబు సర్కార్లో అధికారంలోకి వచ్చిన మూడు నెలల తరువాత నుంచి వింత ప్రచారం జరిగింది. మంత్రుల మార్పు ఉంటుందన్నది దాని సారాంశం. కానీ అటువంటిదేమీ లేకుండా

# అర్జీల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

**- సామాజిక బాధ్యతగా మొక్కలను పెంచాలి....**

**- : జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్**







**అంకుశం ప్రతినిధి అనంతపురం, అక్టోబర్ 13 :** అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక(పి.జి.ఆర్.ఎస్) కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని ఆయా మండలాల నుంచి వివిధ రకాల సమస్యలతో వచ్చిన అర్జీదారుల నుండి జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ అర్జీలను స్వీకరించారు. లిజిల్లా కలెక్టర్ తో పాటు అర్జీలను స్వీకరించే కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి ఏ.మలోల, అనంతపురం డివిజనల్ ఫారెస్ట్ గురు ప్రభాకర్, స్పెషల్, డిప్యూటీ కలెక్టర్లు రామ్మోహన్ ఆనంద్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఉమామహేశ్వరమ్మ, జడ్పి సిఈఓ శివశంకర్, ఫారెస్ట్ రేంజ్ అధికారి సీతాపతి నాయుడు, డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ కళ్యాణ్ దుర్గం విభాగం దీపా ఆయా శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి ... అర్జీలను జిల్లా కలెక్టర్ స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక అర్జీల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఆయా శాఖల పరిధిలో ఎలాంటి పెండింగ్ లేకుండా అర్జీలను నాణ్యతగా పరిష్కారం చేయాలన్నారు. అంతకుముందు సామాజిక వన విభాగం అటవీ శాఖ కు సంబంధించి ప్రత్యేక సమావేశంనిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సమాజంలోని ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా మొక్కలను నాటి వాటిని సంరక్షించాలని తెలిపారు. మొక్కలు నాటే కార్యక్రమం కింద జిల్లాలో ఆయా శాఖల పరిధిలో 2 నుంచి 3 లక్షల మొక్కలు నాటే విధంగా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు. ఒక శాఖకు 3 నుంచి 5 వేలు మొక్కలు నాటే లక్ష్యం ఇచ్చి వాటిని పూర్తి చేయాలని, సామాజిక వన విభాగం అటవీ శాఖ పరిధిలో 1.50 లక్షల మొక్కలు నాటాలన్నారు. గ్రీనరీ జిల్లాగా రూపొందించడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు. ముఖ్యంగా జాతీయ రహదారులు , నీటి సౌకర్యం కలిగిన మొక్కలు నాటే విధంగా హెచ్ ఎన్ ఎస్ ఎస్ , మైనర్ ఇరిగేషన్ శాఖలు ప్రత్యేక చొరవ తీసుకోవాలని తెలిపారు.పీఎం సూర్య ఘర్ పథకం కింద మున్సిపాలిటీలు, మండల స్థాయిలో అవగాహన కార్యక్రమాలునిర్వహించాలని సూచించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో వనం మనం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా సామాజిక వన విభాగం ద్వారా ఆయా నర్సీలలో ప్రజలకు విరివిగా మొక్కలు పంపిణీ చేయడం జరుగుతుందని ప్రజలు తమకు కావలసిన మొక్కలను పొందవచ్చునని తెలిపారు. . ఈ కార్యక్రమంలో ఆయా శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు ,తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ మద్యాంధ్రప్రదేశ్ గా ఏపీ మారిపోయింది...

**- మద్యం షాపులు, బెల్టు షాపుల్లో నకిలీ మద్యాన్ని టీడీపీ వాళ్లు అమ్ముతున్నారు..**

**- శ్రీ సత్యసాయి జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు -ఉషాశ్రీచరణ్**






**అంకుశం ప్రతినిధి పెనుగొండ అక్టోబర్ 13:** రాష్ట్రం నకిలీ మద్య ఆంధ్ర ప్రదేశ్ గా మారిపోయిందని మద్యం షాపులు బెల్టు షాపుల్లో నకిలీ మద్యాన్ని టిడిపి వాళ్ళే అమ్ముతున్నారని నకిలీ మద్యంతో చంద్రబాబు ప్రజల ప్రాణాలు తీస్తున్నారని వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షురాలు మాజీ మంత్రి ఉషశ్రీ చరణ్ ఆరోపించారు. శ్రీ సత్యసాయి జిల్లా, పెనుకొండ నియోజకవర్గం లో నారా వారి కల్తీ %చీ% బ్రాండ్ మద్యం సీసాలను పగలగొట్టి ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ కార్యాలయం ఎదుట వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆధ్వర్యంలో నిరసన..కల్తీ మద్యం అరికట్టాలి, కల్తీ మద్యం సీఎం డౌన్ డౌన్, నారా వారి సారా అరికట్టాలి అంటూ నినాదాలు, కూటమి ప్రభుత్వ నేతల్ని వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు ఉషశ్రీ చరణ్

ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ.. ఈ రాష్ట్రం లో కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పుడు నుంచి చంద్రబాబు నాయుడు గారు మద్యానికి బ్రాండ్ అంబాసిడర్‌గా మారిన మీరు, ఇప్పుడు నకిలీ లిక్కర్ వ్యవహారంలోనూ రాష్ట్రాన్ని నంబర్ వన్ గా తీర్చిదిద్దాలని కంకణం కట్టుకున్నట్టున్నారు..

బడులు గుడులు పబ్లిక్ ప్లేసులలో ఏర్పాటుచేసిన వైన్ షాపులు బార్ల ఎసెన్సులను రద్దు చేయమని ప్రభుత్వానికి సిఫార్సు చేయాలని ఎక్సైజ్ ఆఫీసర్ గారికి వినతిపత్రం అందజేసి డిమాండ్ చేశారు మాజీమంత్రి, శ్రీ సత్యసాయి జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు, పెనుకొండ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీమతి ఉషశ్రీ చరణ్ వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# చంద్రన్న పాలనలో అన్ని హామీలు నెరవేర్చాం

**- సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్స్ కార్యక్రమంలో ఎమ్మెల్యే దగ్గుపాటి**

**- మున్సిపల్, కార్మిక శాఖ ఆధ్వర్యంలో నగరంలో బైక్ ర్యాలీ**






**అంకుశం న్యూస్ అనంతపురం అక్టోబర్ 13:** రాష్ట్ర చరిత్రలో గతంలో ఎన్నడూ లేని విధంగా సీఎం చంద్రబాబు నాయకత్వంలో ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చడం జరిగిందని ఎన్నికల ముందు చెప్పిన హామీలే కాకుండా..చెప్పనివి కూడా అమలు చేస్తున్న ప్రభుత్వం ఇది అని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. సూపర్ జీఎస్టీ- సూపర్ సేవ్ కార్యక్రమంలో భాగంగా అనంతపురం నగరంలో భారీ ద్విచక్ర వాహనాల ర్యాలీ నిర్వహించారు. నగరంలోని ఎస్.ఎస్.బి.ఎన్ కళాశాల నుంచి ప్రారంభమైన ఈ ర్యాలీ ప్రధాన వీధుల మీదుగా సాగింది. ఎమ్మెల్యే జెండా ఊపి ఈ ర్యాలీని ప్రారంభించారు. మున్సిపల్, కార్మిక శాఖ ఆధ్వర్యంలో జరిగిన ఈ ర్యాలీలో అధికారులు, సిబ్బంది, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, మున్సిపల్ కమిషనర్ బాలస్వామి, కార్మిక శాఖ అధికారులు బైక్ ర్యాలీలో పాల్గొన్నారు. జివిస్టి తగ్గింపుపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ ఎన్నికల ముందు తాము జీఎస్టీ తగ్గిస్తామని ఎక్కడా హామీ ఇవ్వలేదని గుర్తు చేశారు. అయినప్పటికీ పేద, మధ్య తరగతి వర్గాలకు మేలు చేయాలన్న ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ప్రధానమంత్రి మోడీ ఈ నిర్ణయం తీసుకున్న తర్వాత మొట్టమొదట మద్దతు పలికింది ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని ఎమ్మెల్యే అన్నారు. జివిస్టి తగ్గింపు వల్ల రాష్ట్ర ప్రభుత్వంపై 8 వేల కోట్ల రూపాయల భారం పడిందన్నారు. అయినప్పటికీ ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రజల కోసం ఈ నిర్ణయం తీసుకున్నారన్నారు. అన్ని వర్గాల ప్రజలకు జీఎస్టీ తగ్గింపు వల్ల మేలు జరుగుతోందన్నారు. ముఖ్యంగా గతంలో ఉన్న నాలుగు స్లాబ్ లను రెండు స్లాబులుగా మార్చారన్నారు. కేవలం 5, 18 స్లాబులు మాత్రమే ఉన్నాయన్నారు. దీని వలన ఇప్పటికే ఎలక్ట్రానిక్ వస్తువులు, కార్లు, వ్యవసాయ రంగ పరికరాలు భారీగా ధరలు తగ్గాయన్నారు. వైద్యరంగంలో ఇన్సూరెన్స్ పూర్తిగా జివిస్టి నుంచి మినహాయించారని..అలాగే మందుల ధరలు కూడా తగ్గాయన్నారు. ఇది ప్రజలకు మేలు చేసే ప్రభుత్వం అని రానున్న రోజుల్లో మరిన్ని కార్యక్రమాలు ఇలాంటివి చూస్తారని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో లేబర్ డిసి లక్ష్మీ నరసయ్య, డిప్యూటీ కమిషనర్ పావని, ఏసీఎల్ లావణ్య, లేబర్ అసిస్టెంట్ కమిషనర్ శ్రీకాంత్ నాయక్, ఛాంబర్ ఆఫ్ కామర్స్ అసోసియేషన్ సెక్రటరీ రంగారెడ్డి, వీరశైవ లింగాయత కార్పొరేషన్ చైర్మన్ తుల్జాపూర్ స్వప్న, కార్పొరేషన్ డైరెక్టర్లు పి ఎల్ ఎన్ మూర్తి, పోతుల లక్ష్మీనరసింహులు, బొమ్మినేని శివ, ఇమామ్ హుస్సేన్, కార్పొరేటర్లు జనబలం బాబా, బాలాంజనేయులు, తెలుగుయువత రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే లక్ష్మీనరసింహ, టిడిపి జిల్లా అధికార ప్రతినిధి సరిపుటి రమణ, తెలుగుయువత జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్ యాదవ్, టిడిపి మైనార్టీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఫిరోజ్ అహ్మద్, తెలుగుమహిళా రాష్ట్ర అధికార ప్రతినిధి సంగా తేజస్విని, తెలుగుమహిళ నాయకురాలు వడ్డే భవాని, రమాదేవి, మాజీ కార్పొరేటర్ రాజారావు, నగరపాలక సంస్థ అధికారులు, ఉద్యోగులు, గిగ్ వర్కర్స్, అమెజాన్, ఫ్లిప్కార్ట్, రాపిడో, జొమాటో, సిప్లాన్, తదితర కంపెనీల సిబ్బంది వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసినఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

**- 20 మందికి 22 లక్షల రూపాయల చెక్కులు అందజేత**



**అంకుశం న్యూస్ అనంతపురం అక్టోబర్ 13:** అనంతపురం జిల్లా అనంతపురం అర్బన్ పరిధిలోని అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రిని 1200 పడకల ఆసుపత్రిగా మారుస్తామని అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. అనంతపురంలోని తన క్యాంపు కార్యాలయంలో ఆయన సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. 20 మందికి 22లక్షల 17వేల రూపాయల చెక్కులను అందజేశారు. లబ్ధిదారులు ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఎమ్మెల్యే దగ్గుపాటికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ ఎన్టీఆర్ వైద్య సేవలను రాష్ట్రంలో మరింత విస్తృతం అయ్యేలా చేస్తున్నామని తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లోనూ లేదా ఎన్టీఆర్ వైద్య సేవలు అందని వారు ప్రైవేట్ ఆస్పత్రు ల్లో చికిత్సలు పొంది ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇలాంటి వారిని సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆదుకుంటున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఒక్క అనంతపురం నియోజకవర్గంలోని ఇప్పటి వరకు మూడున్నర కోట్ల రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసినట్లు తెలిపారు. రాష్ట్రంలో వైద్య రంగాన్ని మరింత బలోపేతం చేస్తున్నట్లు ఆయన చెప్పారు. ఇందులో భాగంగా అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రి ప్రస్తుతం 560 పడకలు మాత్రమే ఉందని...దీనిని 1200 పడకలకు మార్చే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఇప్పటికే డిపిఆర్ లు ప్రభుత్వానికి అందించినట్లు చెప్పారు. వైద్యం కోసం అనంతపురం నగరానికి తెలంగాణ ప్రాంతం నుంచి కూడా వస్తున్నారన్నారు.. సామాన్యుడికి మెరుగైన వైద్యం అందించేలా చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు.

## ఫిష్ మాల్ట్ తొలగించకండి

**- కలెక్టర్ కు బెస్త సేవా సంఘం వినతి!**




**అంకుశం న్యూస్ అనంతపురం అక్టోబర్ 13:** గత ప్రభుత్వం ఏర్పాటు చేసిన"ఫిష్ ఆంధ్ర ఫిట్ఆంధ్ర" కార్యక్రమంలో భాగంగా బెస్త శరత్ కు ఫిష్ మాల్ట్ ఏర్పాటు చేసుకొనుటకు అనంతపురం నగరంలో గల సిరికల్చర్ ఆఫీసు ముందు స్థలం కేటాయించిన కారణంగా శరత్ 7 లక్షలు ఖర్చు పెట్టుకుని మాల్టు ఏర్పాటు చేసుకొని ఆనాటి నుండి చేపల అమ్ముకొని బ్రతుకుతున్నారు. ఈ సందర్భంగా సంబంధించిన సిరికల్చర్ ఆఫీసర్లు సదరు మాల్ట్ తొలగించాలని డిమాండ్ చేయగా పోలీసుల సహాయంతో తొలగించడానికి ప్రయత్నించారు.ఈ విషయాన్ని ఈరోజు గ్రీవెన్స్ లో కలెక్టర్ గారు దృష్టికి తీసుకొని పోగా తొలగించడానికి సిలకల్చర్ వారికి ఎటువంటి అధికారం లేదని, తొలగించకూడదని వారికి ఆదేశాలు జారీ చేస్తామని కలెక్టర్ గారు చెప్పడం ద్వారా బెస్త సేవా సంఘం కలెక్టర్ గారికి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో బెస్త సేవా సంఘం జిల్లా అధ్యక్షులు కేవీ రమణ,ఉపాధ్యక్షులు గంగప్ప, ట్రెజరర్ నాగేంద్ర,నాయకులు వెంకీ,ఎర్రి స్వామి, నారాయణస్వామి,మాల్ట్ యజమాని శరత్ తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్ ఆర్ తలపెట్టిన కోటి సంతకాల సేకరణ పోస్టర్‌ను ఆవిష్కరించిన పార్టీ ఇన్‌చార్జ్ పిల్లి సూర్యప్రకాష్





**కోనసీమ జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ అక్టోబర్ 13:** వైఎస్సార్ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్‌మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు, ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటుపరం చేయాలన్న తెలుగుదేశం ప్రభుత్వం నిర్ణయాన్ని తీవ్రంగా ఖండిస్తూ కోటి సంతకాల సేకరణ అనే పోస్టర్‌ను రామచంద్రపురం నియోజకవర్గ వైఎస్సార్సీపీ ఇన్‌చార్జ్ పిల్లి సూర్యప్రకాష్, చింతలపాటి శ్రీనివాస రాజు విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో రామచంద్రపురం మండల ఎంపీపీ అంబటి భవాని ,మండల కన్వీనర్లు పోలినాటి ప్రసాద్ , పెట్టా శ్రీనివాస్ , పిల్లి కృష్ణమూర్తి, పట్టణ కన్వీనర్ గాదంశెట్టి శ్రీధర్,అధికార ప్రతినిధి పెమ్మిరెడ్డి మురళి,వైస్ ఎంపీపీలు, ఎంపీటీసీలు, సర్పంచులు, కౌన్సిలర్లు, పార్టీ సీనియర్ నాయకులు, నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## కోటి సంతకాల సేకరణ కార్యక్రమానికి సిద్ధమవుతున్న వైఎస్ ఆర్ నాయకత్వం



**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ అక్టోబర్ 13:** ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీ వైయస్ జగన్ ఆదేశాల మేరకు కోటి సంతకాల సేకరణ కార్యక్రమానికి సిద్ధమవుతున్న నాయకులు ఈ సందర్భంగా రాజమండ్రి రూరల్ వైయస్ఆర్‌సీపీ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ మంత్రి, జిల్లా అధ్యక్షులు చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాల కృష్ణ అధ్యక్షతన కీలక సమావేశం జరగనుంది.ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా రాజమండ్రి పార్లమెంట్ పరిశీలకులు తిప్పల గురుమూర్తి రెడ్డి హాజరయ్యారు. ఈ సమావేశంలో కార్యక్రమ వివరాలు,సంతకాల సేకరణ విధానం పై చర్చ జరిగింది. ఈ సమావేశానికి అనపర్తి మాజీ శాసనసభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి ,రాష్ట్ర మాజీ హోం మంత్రి తానేటి వనిత , గోపాలపురం మాజీ శాసనసభ్యులు తలారి వెంకట్రావు , రాజానగరం మాజీ శాసనసభ్యులు జక్కంపూడి రాజా , రాజమండ్రి మాజీ పార్లమెంట్ సభ్యులు మార్గాన్ని భరత్ రామ్ ,రాజమండ్రి పార్లమెంటరీ నియోజకవర్గ ఇంచార్జ్ గూడూరి శ్రీనివాస్ , అనపర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, జిల్లా అధికార ప్రతినిధి సబ్బెళ్ళ కృష్ణా రెడ్డి పాల్గొన్నారు.

## జనావాసాల మధ్య మందుగుండు సామాగ్రి నిల్వ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటాం-టౌన్ ఎస్.ఐ రాము



**కోనసీమ జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ అక్టోబర్ 13:** జనావాసాల మధ్య మందుగుండు సామాగ్రి నిల్వ చేసినా, అనుమతులు లేకుండా విక్రయాలు జరిపినా సంబంధిత వ్యక్తులపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని మండపేట టౌన్ ఎస్ఐ ఎన్. రాము హెచ్చరించారు. మండపేట టౌన్ సీఐ డి. సురేష్ ఆదేశాలు మేరకు మండపేటలోనీ పలు ఇళ్లను, షాప్ లను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. అలాగే లైసెన్సు పొందిన వ్యక్తులకు చెందిన ఇళ్ల వద్ద, షాప్ లను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లైసెన్స్ లు పొందినప్పటికీ జనావాసాల మధ్య మందు గుండు సామగ్రి ఉండచకూడదన్నారు.నిబంధనలు మేరకు నిర్దేశించిన సురక్షిత ప్రదేశాల్లో మాత్రమే వీటిని ఉంచాలన్నారు. ప్రతి ఒక్కరూ నిబంధనలు మేరకు ఖచ్చితంగా నడుచుకోవాలని, లేని పక్షంలో చర్యలు తీవ్రంగా ఉంటాయని ఎస్.ఐ హెచ్చరించారు.

## టీటీడీకి రూ.10 లక్షలు విరాళం



**అంకుశం న్యూస్ తిరుపతి అక్టోబర్ 13:** తిరుపతికి చెందిన బాలాజీ రైల్వే డివిజన్ సాధన సమితి కన్వీనర్ శ్రీ కుప్పాల గిరిధర్ కుమార్ అనే భక్తుడు ఆదివారం రాత్రి టీటీడీ ఎస్వీ విద్యాదానం ట్రస్టుకు రూ.10 లక్షలు విరాళంగా అందించారు. ఈ మేరకు దాత తన కుటుంబ సభ్యులతో కలిసి తిరుపతిలోని టిటిడి అదనపు ఈవో క్యాంపు కార్యాలయంలో అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరి కి విరాళం చెక్ ను అందజేశారు.

## నిలిచిన వైద్య సేవలను పునరుద్ధరించాలి

### - డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి



**పోరుమామిళ్ల, అక్టోబర్ 13(అంకుశం పత్రిక) :** నెట్ వర్క్ఆసుపత్రులు నిలిపివేసిన ఎన్టీఆర్ ఆరోగ్యశ్రీ వైద్య సేవలను వెంటనే పునరుద్ధరించాలని మాజీ ఆప్కాస్ స్టేట్ బోర్డ్ డైరెక్టర్ డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి డిమాండ్ చేశారు. కడప జిల్లాలో 42 ప్రైవేటు ఆసుపత్రుల్లో సేవలందిస్తుండగా వాటిలో 30 ఆసుపత్రుల్లో నిలిపివేయడం జరిగింది అన్నారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ సర్వజన వైద్యశాల, పొద్దుటూరులోని జిల్లా వైద్యశాల ఇతర ప్రభుత్వ వైద్యశాలలో యధావిధిగా ఆరోగ్యశ్రీ సేవలు కొనసాగుతున్నాయని అన్నారు. ప్రైవేటు వైద్యశాలలో వివిధ ఆరోగ్య కారణాలతో ఆసుపత్రిలో చేరిన రోగులకు అప్రూవల్ వస్తే చికిత్స అందిస్తున్నారని, కొత్త రోగులకు ఓపి ఇవ్వడం లేదని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రైవేట్ హాస్పిటల్లో ఆరోగ్య శ్రీ సేవలు నిలిచాయని, అందులో భాగంగా జిల్లాలోని 30 వైద్యశాలలో ఆపేసారని చెప్పారు. అత్యవసర కేసులను ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి తరలించే ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. వెంటనే కూటమి ప్రభుత్వం స్పందించి వైద్య సేవలను పునరుద్దించాలని డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి కోరారు.

## స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేసిన బైరెడ్డి



**కనిగిరి అక్టోబర్ 13 అంకుశం న్యూస్ :**కనిగిరి నియోజకవర్గం పామూరు మండలంలోని వగ్గంపల్లి గ్రామంలో సోమవారం పామూరు మండల మాజీ సింగల్ విండో అధ్యక్షులు బైరెడ్డి జయరామిరెడ్డి స్మార్ట్ రేషన్ కార్డులను విఆర్ఓ కుమార్ తో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బైరెడ్డి మాట్లాడుతూ గ్రామంలో ప్రతి రేషన్ కార్డుదారుని కి స్మార్ట్ రేషన్ కార్డులు రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేయడం జరుగుతుందని రాష్ట్ర చరిత్రలోనే ఇది ప్రప్రధమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వగ్గంపల్లి సర్పంచ్ దేవన బోయిన సుబ్బయ్య, పంచాయతీ సెక్రటరీ హరి నారాయణ, టిడిపి గ్రామ పార్టీ అధ్యక్షులు బైరెడ్డి వెంకటేశ్వర రెడ్డి, మండల మాజీ తెలుగు రైతు అధ్యక్షులు రెక్కల రమణారెడ్డి, ముక్కు తిరుపతయ్య, పాలేటి దానం గ్రామస్తులు పాల్గొన్నారు.

## మండలాభివృద్ధికి చిత్తశుద్ధితో కృషి

### –టీడీపీ మండల ఇన్చార్జి ధర్మవరపు మురళీ



**రాప్తాడు, అంకుశం న్యూస్ అక్టోబర్ 13:** మండలాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసేందుకు ఎమ్మెల్యే పరిటాల సునీత ప్రోత్సాహంతో చిత్తశుద్ధితో కృషి చేస్తున్నామని టీడీపీ మండల ఇన్చార్జి ధర్మవరపు మురళి అన్నారు. మండల ప్రజా పరిషత్తుకు 15వ ఆర్థిక సంఘం నిధుల కింద రూ. 6 లక్షల నిధులు మంజూరు కావడంతో బుక్కచెర్ల గ్రామంలో బీటీ రోడ్డు వేయడానికి, అదేవిధంగా ఉపాధి హామీ పథకం నిధుల కింద మంజూరైన రూ.11 లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణానికి భూమి పూజ చేశారు. కార్యక్రమంలో పీఆర్ డీఈ లక్ష్మీనారాయణ, జేఈ జె.ఆర్.వి కిషోర్, ఏపీఓ సావిత్రి, టీడీపీ మండల కన్వీనర్ పంపు కొండప్ప, పంచాయతీ కార్యదర్శి మహేంద్ర రెడ్డి, క్లస్టర్ ఇంచార్జి సోమర నారాయణ స్వామి, శ్రీనివాసరెడ్డి, గోపాల్, ఓబులేసు తదితరులు పాల్గొన్నారు.

## ప్రేమ్ కుమార్ కు డిప్యూటీ ఎంపీడీఓగా పదోన్నతి



**రాప్తాడు, అంకుశం న్యూస్ అక్టోబర్ 13:** మండల కేంద్రం రాప్తాడు గ్రేడ్–1 పంచాయతీ కార్యదర్శిగా పనిచేస్తున్న సాకే ప్రేమ్ కుమార్ కు డిప్యూటీ ఎంపీడీఓగా పదోన్నతి లభించి సత్యసాయి జిల్లాకు బదిలీ అయ్యారు. ఉద్యోగ ప్రారంభంలో విలేజ్ డెవలప్మెంట్ ఆఫీసర్ (వీడీఓ)గా విధుల్లో చేరారు.. దాదాపు 23 ఏళ్ల పాటు గ్రేడ్–1పంచాయతీ కార్యదర్శిగా పనిచేశారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించి అందరి మన్ననలను పొందారు. ప్రేమ్ కుమార్ కు పదోన్నతి రావడంపై ఎంపీడీఓ బి.విజయలక్ష్మి, ఇతర మండలాధికారులు పంచాయతీ కార్యదర్శులు హర్షం వ్యక్తం చేశారు.

## స్వదేశీ ఉత్పత్తులను వాడుదాం.. జీఎస్టీని సద్వినియోగం చేసుకుందాం

### –ఎంపీడీఓ బి.విజయలక్ష్మి



**రాప్తాడు, అంకుశం న్యూస్ అక్టోబరు 13:** బహిరంగ మార్కెట్లో లభించే స్వదేశీ ఉత్పత్తులను వినియోగించుకొని జీఎస్టీని సద్వినియోగం చేసుకుందామని ఎంపీడీఓ బి. విజయలక్ష్మి ప్రజలకు పిలుపునిచ్చారు. రాప్తాడు మండలంలో సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ కు థీమ్ తో ద్విచక్ర వాహన ర్యాలీ నిర్వహించి స్వదేశీ ఉత్పత్తుల ప్రదర్శన కార్యక్రమం నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఎంపీడీఓ మాట్లాడుతూ జీఎస్టీ తగ్గింపుతో అన్ని వర్గాలకు లబ్ది జీఎస్టీ తగ్గింపుతో రాష్ట్రంలో అన్ని వర్గాలకు లబ్ది చేకూరిందన్నారు. జీఎస్టీ గతంలో నాలుగు స్లాబులుగా ఉన్న కారణంగా ప్రజలపై భారం పడుతుందని భావించి రెండు స్లాబులకు తగ్గించారన్నారు. ఇన్చార్జి డిప్యూటీ ఎంపీడీఓ సాకే ప్రేమ్ కుమార్, ఏఓ భానురేఖ, సీనియర్ అసిస్టెంట్ అచ్యుత్, జూనియర్ అసిస్టెంట్ శాంతి, పార్వతి, టైపిస్టు నరేష్, ఉపాధి హామీ పథకం సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

## ఎన్ టి ఆర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి యువ నాయకులు



**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ అక్టోబర్ 13:** సీతానగరం మండలం మునికూడలి గ్రామంలో RUDA చైర్మన్, తెలుగుదేశం పార్టీ రాజనగరం నియోజకవర్గ ఇన్చార్జి & రాష్ట్ర కార్యదర్శి శ్రీ బొడ్డు వెంకటరమణ చౌదరి ఆధ్వర్యంలో స్వర్గీయ నటసార్వభౌమ శ్రీ నందమూరి తారక రామారావు విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న వారిలో స్వర్గీయ పరిటాల రవీంద్ర తనయుడు తెలుగుదేశం నాయకులు శ్రీ పరిటాల శ్రీరామ్,రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బాలరామకృష్ణ,యువనాయకులు నల్లమిల్లి మనోజ్ రెడ్డి,రాజానగరం నియోజకవర్గం టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# ఎన్ బ్రాండ్ పై నిరసన జ్వాలలు

- ఎన్ బ్రాండ్ (నకిలీ మద్యం) వల్ల ప్రాణాలు పోతున్నాయ్

- నకిలీ మద్యం పాత్ర దారులను, సూత్రదారులను అరెస్ట్ చెయ్యాలి

-బడి,గుడి,పబ్లిక్ స్థలాల్లో వున్న వైన్ షాపులు, బార్లు తొలగించాలి.






**పోరుమామిళ్ల /బద్వేల్, అక్టోబర్ 13(అంకుశం పత్రిక):** కల్తీ మద్యానికి వ్యతిరేకంగా బద్వేల్ పట్టణంలో సోమవారం ఎమ్మెల్సీ గోవిందరెడ్డి ఎమ్మెల్యే సుధమ్మ ఆధ్వర్యంలో నిరసన తెలియజేస్తూ భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఎక్సైజ్ అధికారులకు వినతిపత్రం అందజేశారు. స్థానిక ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ కార్యాలయం ముందు మహిళలు నకిలీ మద్యం బాటిళ్లు పగలగొట్టి నారావారి సారాను అరికట్టాలి, కూటమి ప్రభుత్వం డౌన్ డౌన్ అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. కల్తీ మద్యం తయారీలో, విక్రయంలో పాలుపంచుకున్న కూటమి నేతలను వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ, ఎమ్ఎల్ఏ మాట్లాడుతూ... కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి చంద్రబాబు నాయుడు నకిలీ మద్యానికి బ్రాండ్ అంబాసిడర్ గా వ్యవహరిస్తున్నారని అన్నారు. అన్నమయ్య జిల్లా ములకలచెరువులో టిడిపి నాయకులు నకిలీ మద్యం తయారీ ఫ్యాక్టరీ ఏర్పాటు చేసిన ఘటన ఇందుకు సాక్షమని అన్నారు. నకిలీ మద్యం అక్రమ వ్యాపారాలన్ని టిడిపి నాయకులే నడిపిస్తున్నారని అన్నారు. బెల్టు షాపులు, పర్మిట్ రూములు, అక్రమ లిక్కర్ వ్యాపారాలు అన్నీ కూడా టిడిపి నాయకుల ఆధీనంలో ఉన్నాయన్నారు. రాష్ట్రంలో ప్రతి మూడు బాటిల్ లలో ఒకటి నకిలీ బాటిల్ ఉందన్నారు. నకిలీ మద్యం కారణంగా ప్రజల ప్రాణాలు ప్రమాదంలో పడుతున్నాయి అన్నారు. ప్రజల ప్రాణాలతో ఆడుకోవడం ఏ విధంగా సమర్థనీయం కాదని అన్నారు. వైన్ షాపులు, బెల్ట్ షాపులు, బార్లు, పర్మిట్ రూములపై రాష్ట్రవ్యాప్తంగా ఎక్సైజ్ శాఖ విస్తృత తనిఖీలు చేపట్టాలని, ఇందులో ఎంత పెద్దవారు ఉన్నా అరెస్టులు చేయాలని డిమాండ్ చేశారు. నకిలీ మద్యంపై సిబిఐ విచారణ జరపాలన్నారు. మద్యం షాపులను తిరిగి ప్రభుత్వ అధీనంలో నడపాలన్నారు. బడి, గుడి, పబ్లిక్ స్థలాలకు సమీపంలో వున్న లిక్కర్ లైసెన్సులు రద్దు చేయాలన్నారు. ప్రజల ఆరోగ్యం, భద్రత కోసం వైఎస్ఆర్ పార్టీ నిరంతరం పోరాటం చేస్తుందని అన్నారు.

# అనంతలో కదం తొక్కిన వైసీపీ శ్రేణులు

- నారావారి నకిలీ లిక్కర్ కు వ్యతిరేకంగా ధర్నా





**అంకుశం న్యూస్ అనంతపురం అక్టోబర్ 13:** రాష్ట్రంలో అక్రమ మద్యం ఏరులై పారుతుందని నారావారి లిక్కర్ తో నకిలీ మద్యాంధ్రప్రదేశ్గా ఏపీ మారిపోయిందని నకిలీ మద్యంతో చంద్రబాబు నాయుడు ప్రజల ప్రాణాలు తీస్తున్నారని జిల్లా పరిషత్ చైర్మన్ బోయ గిరిజమ్మ అన్నారువైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్రెడ్డి గారి పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా కల్తీ మద్యంపై నిరసన కార్యక్రమంలో భాగంగా, అనంతపురంలోని వైసీపీ జిల్లా కార్యాలయం వద్ద నుంచి ప్రకాశ్రోడ్డులో ఉన్న ఎక్సైజ్ శాఖ అసిస్టెంట్ కమిషనర్ కార్యాలయం వరకూ ఏర్పాటు చేసిన ర్యాలీలో ఉమ్మడి అనంతపురము జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ శ్రీమతి బోయ గిరిజమ్మ అనంత చంద్రారెడ్డిపాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా పార్టీ శ్రేణులతో పెద్ద ఎత్తున ఎక్సైజ్ శాఖ డిప్యూటీ కమిషనర్ కార్యాలయానికి ర్యాలీగా వెళ్లి, నకిలీ మద్యాన్ని అరికట్టాలని లిఖిత పూర్వక అర్జీని డిప్యూటీ కమిషనర్ కి అందించారు. అనంతరం చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ అనంత చంద్రారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వ ఏర్పడి దాదాపు ఒకటిన్నర సంవత్సరం అవుతుంది, ఈ పాలనలో రాష్ట్రంలో పుట్ట గొడుగుల్లా బడి, గుడి తేడా లేకుండా ఎక్కడ పడితే అక్కడ మద్యం దుకాణాలు, బెల్టు షాపులు వెలిశాయని, నకిలీ మద్యం విక్రయిస్తూ మహిళల జీవితాలకు భద్రతా లేకుండా, వారి జీవితాలను ఛిద్రం చేస్తుందని తెలిపారు. కూటమి ప్రభుత్వం వెంటనే ఈ నకిలీ మద్యాన్ని విక్రయించడం నిలిపివేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో శాసన మండలి సభ్యులు శ్రీమతి మంగమ్మ , వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు అనంత చంద్రా రెడ్డి , నగర పాలక సంస్థ మేయరు, వసీం కోకటం విజయభాస్కర్ రెడ్డి రిజ్వాన్ సోమశేఖర్ రెడ్డి డిప్యూటి మేయర్లు,సీనియర్ నాయకులు, మహిళా నాయకులు మరియు పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## పంచాయతీ గ్రేడింగ్ ల కుదింపు తో కార్యదర్శులకు మేలు

### - రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత






**అంకుశం ప్రతినిధిపెనుకొండ/ శ్రీ సత్యసాయి : అక్టోబర్ 13:** అయిదు గ్రేడ్ల నుంచి నాలుగు గ్రేడ్లగా పంచాయతీల విభజన వల్ల పాలనా సౌలభ్యం కలుగడంతో పాటు కార్యదర్శులకు ఎంతో మేలు కలుగుతుందని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్ తెలిపారు. ఈ విధానం వల్ల కార్యదర్శులు సకాలంలో పదోన్నతులు పొందే అవకాశం కలుగుతుందన్నారు. జీవితకాలం కార్యదర్శులు సీఎం చంద్రబాబుకు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కు రుణపడి ఉంటారన్నారు. పంచాయతీ గ్రేడింగ్ లు అయిదు నుంచి నాలుగుకు కుదించడంపై పంచాయతీ కార్యదర్శులు హర్షం వ్యక్తం చేస్తూ పెనుకొండలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చిత్రపటాలకు మంత్రి సవిత సమక్షంలో పాలాభిషేకం చేశారు . ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ, పంచాయతీ కార్యదర్శుల డిమాండ్ మేరకు పంచాయతీలను 4 గ్రేడ్లగా సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కుదించారన్నారు. దీనివల్ల పాలనా సౌలభ్యం కలుగడంతో పాటు కార్యదర్శులకు సకాలంలో పదోన్నతులు పొందే అవకాశం కలుగుతుందన్నారు. అభివృద్ధిలో, సంక్షేమ జోడు గుర్రాల్లా పేరుపెట్టుస్తున్నారన్నారు.పం చాయతీ ఉద్యోగుల సంక్షేమానికి సిఎం చంద్రబాబు అధిక ప్రాధాన్యం ఇస్తున్నారన్నారు. పంచాయతీ గ్రేడింగ్ ల వల్ల కార్యదర్శులకు ఎంతో మేలు కలుగుతుందని, సకాలంలో పదోన్నతులు లభిస్తాయని తెలిపారు. జీవితకాలం కార్యదర్శులు సీఎం చంద్రబాబుకు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కు జీవితాంతం రుణపడి ఉంటారన్నారు. అనంతరం సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు పంచాయతీ కార్యదర్శులు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అర్జీల కు పరిష్కారం చూపండి

- అధికారులు అర్జీదారుల సమస్యలపై నిర్లక్ష్యం వహించరాదు.

- జిల్లా కలెక్టర్ ఏ. శ్యాంప్రసాద్



**అంకుశం ప్రతినిధిపుట్టపర్తి , అక్టోబర్, 13 :** శ్రీ సత్య సాయి జిల్లాలోని అన్ని నియోజకవర్గాల ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులునాణ్యతే ప్రామాణికంగా అర్జీల పరిష్కారం, అర్జీదారుడు సంతృప్తిచెందేలా సమస్యలను వేగవంతంగా పరిష్కరించాలని అన్ని శాఖల అధికారులను జిల్లా కలెక్టర్ ఏ. శ్యాంప్రసాద్ ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని ప్రజా సమస్యల పరిష్కార వేదిక సమావేశపుహాల్లో.. ప్రజా సమస్యల పరిష్కార కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ఏ. శ్యాంప్రసాద్ తోపాటు ఇంఛార్జి డిఆర్వో సూర్యనారాయణ రెడ్డి, పుట్టపర్తి ఆర్డీవో సువర్ణ, హాజరై ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఏ. శ్యాంప్రసాద్ మాట్లాడుతూ.... ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు .. క్షేత్ర స్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేసి, అర్జీదారుడు సంతృప్తిచెందేలా నిర్ణీత గడువులోపు తప్పనిసరిగా పరిష్కరించాలన్నారు. పెండింగ్ బియాండ్ ఎస్ఎల్ఏ, రీఓపెనింగ్.. లేకుండా అర్జీదారుడు సంతృప్తి చెందేలా అర్జీలను పరిష్కరించాలన్నారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు భూ సమస్యల పరిష్కారం, రేషన్ కార్డులు, ఇంటి పట్టాల మంజూరు, పెన్షన్ ల మంజూరు తదితర అంశాలతో కూడిన వినతులను సమర్పించారు. ఈ రోజు కార్యక్రమంలో మొత్తం 237 అర్జీలు రాగా వాటిపై తగు చర్య తీసుకొని పరిష్కరించు నిమిత్తం సంబంధిత శాఖల అధికారులకు కలెక్టర్ ఎండార్స్ చేయడం జరిగింది.

## ఔషధ మొక్కలతో మెరుగైన అవకాశాలు :

### - సీఈఓ ఆవుల చంద్రశేఖర్ వెల్లడి






**అంకుశం ప్రతినిధితిరుపతి అక్టోబర్ 13 :** ఔషధ మొక్కల పెంపకం ద్వారా ఉపాధి అవకాశాలను మరింత మెరుగుపరచుకోవచ్చని ఆంధ్రప్రదేశ్ ఔషధ మొక్కలు, సుగంధ ద్రవ్యాల బోర్డు ముఖ్య కార్యనిర్వహణాధికారి ఆవుల చంద్రశేఖర్ అన్నారు. శ్రీవెంకటేశ్వర ఆర్ట్స్ కాలేజీ (అటానమస్) బోటనీ విభాగంలో సోమవారం ఆయన అతిథి ఉపన్యాసమిచ్చారు. "ఔషధ మొక్కలు – ఉపాధి అవకాశాలు" అనే అంశంపై విద్యార్థులనుద్దేశించి మాట్లాడారు. ఔషధ మొక్కల ప్రాముఖ్యతను గురించి చక్కగా వివరించారు. ఈ రంగంలో విద్యార్థులు, పరిశోధకులకు మెరుగైన ఉపాధి అవకాశాలు లభిస్తాయని సిఈఓ ఆవుల చంద్రశేఖర్ తెలిపారు. కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్. వేణుగోపాల్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వైస్ – ప్రిన్సిపాల్ డాక్టర్ వై. మల్లికార్జునరావు, బోటనీ విభాగాధిపతి ఏ. సురేఖ, పూర్వ అధిపతి డాక్టర్ ఎం. నాగరాజు, ఫ్యాకల్టీలు డాక్టర్ ఎం. సుధాకర్, డాక్టర్ కె. సుజాత, ఎస్.వి ఆయుర్వేద కళాశాల సహాయ ప్రొఫెసర్ డాక్టర్ ఎస్. పవన్ కుమార్, శ్రీకాళహస్తి ప్రభుత్వ డిగ్రీ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ కె. సాయి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు. అనంతరంఔషధ మొక్కల పెంపకానికి అనువైన స్థలాన్ని కాలేజీ ప్రాంగణంలో సీఈఓ ఆవుల చంద్రశేఖర్ పరిశీలించారు. హెర్బల్ గార్డెన్ ను కూడా ఇక్కడ అభివృద్ధి చేయవచ్చని సూచించారు. ప్రాంగణంలో ఇప్పటికే ఉన్న మొక్కలను గుర్తించి వాటికి సంఖ్యలు కేటాయించాలని, రికార్డుల్లో సక్రమంగా నమోదు చేయాలన్నారు. ఔషద మొక్కలు, హెర్బల్ నర్సరీ ఏర్పాటుకు తగిన ప్రతిపాదనలను పంపితే, ఆ ప్రాజెక్టుకు రూ. 6.25 లక్షల నిధులను మంజూరు చేయడానికి సీఈవో హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్. వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ, ఏపీ ఔషధ మొక్కలు, సుగంధ ద్రవ్యాల బోర్డు సీఈవో ఆవుల చంద్రశేఖర్ అతిథి ప్రసంగం ఎంతో విలువైందన్నారు. ప్రత్యేకించి బోటనీ విభాగానికి, ధన్యవాదాలు తెలిపారు.